ఊహకే అందదు. బిట్ ఆల్ ఆఫ్ ఏ సడన్ - కల్యాణ వేదిక మాత్రమే ఒక్క వెలుగు వెలిగింది.

ఎన్ని లైట్లున్నా మిగతా పెళ్ళి పందిరి అంతా, కటిక చీకటి ఆవరించి నట్టె. అందరి దృష్టిలో ఒక్క పెళ్ళి కూతురే సర్వశక్తి స్వరూపిణిగా, ఉదాత్త భారత మాతగా దర్శనమిస్తోంది. కొన్ని క్షణాలు పట్టింది, అందరూ ఆ విచిత్ర పరిస్థితిలో తమ తమ స్థాయిలలో యిమడడానికి.

"ఐ ఓంట్ రిక్వైర్ హిమ్. ఇతను నాకు అక్కర్లేదు. యిట్లాంటి వాడిని నే చస్తే పెళ్ళి చేసుకోను." బ్రాహ్మడి చేతిలోంచి మైక్ లాక్కొని యిలా అనేస్తోంది ఆ 'అపర కళ్యాణి', అన్నట్టు ఆ పెళ్ళికూతురి పేరు 'కళ్యాణే'.

అందరి మనస్సులో కొందరి నోటి వెంట యిదే మాట. 'అదేమిటి!'

• • • • •

ఒకవేళ యిలాంటి సిట్యుయేషన్ మనకి ఎదురైతే అక్కడి పెద్దలందరి మొదటి మాట మీకు తెలిసిందే కదా!

"నీకేమైనా పిచ్చెక్కిందా?!"

"ఇంత వరకూ వచ్చాక యిప్పుడేమిటి?!"

"చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచినందుకు నువ్వు చేసే నిర్వాకం యిదా?"

"ఎక్కడో పొరపాటు జరిగిపోయింది - మీరేమీ అనుకోకండి బాబూ!"

"స్థిమితపడు, సెన్స్‌లోకి రా. ఏమిటా పొగరు."

'ఎందుకిలా ప్రవర్తిస్తున్నావు?!'

'పిల్ల చూస్తే బానే వుందే?!'

'యిలాంటి సంబంధం అనుకోలేదు మేము.'

యిలా అవుతుందని కల్లో కూడా అనుకోలేదు.

యిట్లాంటి సంబంధం అని ముందే తెలిస్తే....?!

"మహాగొప్ప పెంపకం లే!....."

"ఛీ ఛీ నా కడుపున చెడ.........

" వూ!

"యిలా అయితే నీకీ జన్మకి పెళ్ళి అవుతుందా?! ......"

ఎవరూ తలవని, ఎవరూ ఆశించని, దృశ్యం - అది. మాటలు - అవి.

ఎవరి లెవల్లో వాళ్ళు చాలా విచిత్రమైన సందిగ్ధంలో, భయంకరమైన ఆశ్చర్యంలో. ఎటూ తోచని 'కన్‌ఫ్యూజన్'లో పడిపోయారు, గింగిలాడుతున్నారు.

కరెన్సీ నోట్ల తోరణాలు వెక్కిరిస్తున్నాయి.

నాకెటూ పాలుపోలేదు, నా ఫ్రెండ్ అయితే నా దరిదాపుల్లో లేడు. దూరంగా ఎంట్రన్స్ గేటు దగ్గర పోస్ట్‌మెన్ ఎవరో ఒక కుర్చీలు సర్దే ప్యూన్‌తో దేని గురించో 'ఆరా' తీస్తున్నాడు.

ఈ సీన్లన్నీ వదిలిపెట్టి నేను అతని దగ్గరికి వెళ్ళాను. విచిత్రమో, కాదో నాకేం తెలియదుకానీ, నా పేరున ఒక టెలిగ్రాం -

స్టార్ట్ ఇమ్మీడియట్ లీ - కంగ్రాట్స్. యు గాట్ ఎం.ఎస్.సి. సీట్ ఇన్ రోహిల్‌కండ్ యూనివర్శిటీ. మురదాబాద్ - అమర్‌నాథ్.

జరుగుతున్నదంతా హఠాత్తుగా మర్చిపోయి నాకు నేనే ఎంత ఆనందించానో తెలీదు. గత మూడున్నర నెలలుగా ఎం.ఎస్.సి. కెమిస్ట్రీలో సీటు కోసం నేను, మా ఫ్రెండ్స్ ఉత్తరాదిన చేసిన భిక్షాటన ఈ టెలిగ్రాంతో ముగిసిందన్న మాట. మరినే వెళ్ళాలిగా.

ఇప్పుడిక్కడవున్న పరిస్థితులలో ఎవరిని ఎలా పరామర్శించాలో, ఎలా వీడ్కోలు కోరుకోవాలో నాకేం తోచలేదు.

"విద్యాభ్యాసార్థం యిదం శరీరం" అని అనుకొని, పొరపాటున మా ఫ్రెండ్

> "నీకేమైనా పిచ్చెక్కిందా?!"
> "ఇంత వరకూ వచ్చాక యిప్పుడేమిట?!"
> "చిన్నప్పటినుంచి గారాబంగా పెంచినందుకు నువ్వుచేసే నిర్వాకం యిదా?"
> "ఎక్కడో పొరపాటు జరిగిపోయింది - మీరేమీ అనుకోకండి బాబూ!"

ఏమైనా కనబడతాడేమో అని చూశాను. వెళుతూ వెళుతూ - ముగ్గురు చిన్న పిల్లలని పిలిచి వాళ్ళకి వాళ్ళక్కావలసిన ఐస్‌క్రీంలు, బెలూన్‌లు కొని పెట్టి, అక్కడి నుంచి అంతర్ధానం అయ్యాను.

ఏ - కపటం, ఆత్మవంచన ఎరుగని ఆ పసిపిల్లలకి నేనిచ్చిన పార్టీ అన్న మాట ఇది. నాకు అందిన సంతోష వార్తని అక్కడ ఎవరితోపంచుకోవాలో తోచక. చేసిన విందు అది. కానీపెళ్ళి ఖర్చులాంటి అత్యనవసరం అయినది కాదని నా గట్టి నమ్మకం.

• • • • • •

ఇక చాలా కాలం దాకా యిక్కడి లోకం, స్నేహితులు, బంధువులు వాళ్ళ గొడవలు, పెళ్ళిళ్ళు, పేటాకులు నాకసలు 'టచ్' లేకుండా పోయాయి.

కానీ ఎందుకో చాలాసార్లు ఊహల్లో, కలల్లో యిందాక మీకు పరిచయం చేసిన ఆ ముసలాయన 'బఫే' తిప్పలు ఆ 'అపర కళ్యాణి' విశ్వరూప సందర్శనం, గీతావాక్యాలు, ఆనందంగా నేనిప్పించిన ఐస్‌క్రీంలు ఆస్వాదిస్తున్న పిల్లలు - యిప్పటికీ కళ్ళకు కట్టినట్టు కనబడుతున్నాయి.

• • • • •

ఉద్యోగరీత్యా మళ్ళీ దక్షిణాది వచ్చినపుడు. అడపాతడపా నా పాత ఫ్రెండ్స్‌ని, బంధువులని కలుస్తూనే వున్నా. కళ్యాణి పెళ్ళిలో నేను వస్తూ వెతుక్కున్న ఫ్రెండ్ కలిశాడు. మాటల సందర్భంలో ఆ ఆగిపోయిన పెళ్ళి గురించి ప్రస్తావన వచ్చింది.

"మీ కథకులు గతాన్ని వర్తమానంలో వదలరు, గతంలో భవిష్యత్తుని కలవరిస్తూ వుంటారు. అన్నిటినీ, అంటే ప్రతి చిన్న సంఘటనని, విశ్వ మానవ చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టంగా 'ఫీల్' అవుతారు."

"అవును మరి. కాలాతీతమైన ఒక చారిత్రక సంఘటన మానవ సమాజాన్ని, దాని నడకని స్వల్పంగానైనా 'మూవ్' చేయగలదు. టేక్ ఫర్ ఇన్‌స్టాన్స్, కళ్యాణి పెళ్ళి నా భావాలని, నమ్మకాలని తద్వారా నా భవిష్యత్‌ని చాలా 'డిఫరెంట్'గా 'టర్న్' చేసింది. లేకపోతే నేను కూడా మహాదరిద్రంగా ఒక్క మాటలో 'వెధవ'లాగా తయారయ్యే వాడినే. ఇప్పటికన్నా నా పొజిషన్, యర్నింగ్ ఎంత ఎక్కువైనప్పటికీ యిది నిజం. ఇంకా ఎంత దూరం మీ యిల్లు?"

"నెక్స్ట్ స్ట్రీటే - కానీ నీతో ఒక్క నిజం చెప్పదలచుకున్నాను. నిన్ను చాలా కాలం తర్వాత కలిసినప్పటికీ అమక్షణం కాకపోయినా - రోజూలో ఒక్కసారైనా తలుచుకుంటూనే వుంటాం. మా ఫ్రెండ్స్ యూనిట్ అంతా అండ్ మై ఫామిలీ కూడా - ఒకటి, రెండు లెటర్‌లు రాశాను, అందాయో లేదో?"

"లేదే, నేను కథకుడిని అని - మీకందరికీ ఎలా తెలిసింది?"

"సరిగ్గా -, నీతో గడిపిన, చాలా సంఘటనలని - కథలుగా చదివీ; యిదే మా యిల్లు - కమిన్."

• • • • •

అన్నాలు తిన్న తర్వాత - నేను మా ఫ్రెండ్ అతని భార్య - మేడ మీద - ఆకాశం క్రింద, కూచుని కబుర్లలో పడ్డాం.

"కానీ నిజంగా మీరు భలే సాహసం చేశారు. ఐమీన్, మీ పెళ్ళిలో - ఆ విధంగా -

'గురజాడగారి కన్యకలాగా - "పట్టమేలే రాజువైతే, పట్టునన్నిపుడు" - అన్నట్టు - " అన్నానేను.

"మీరు ఆ కథ పూర్తిగా రాయలేదు కద!" అన్నది. ఆమె వాయిస్ యిప్పటికీ మారలేదు.

"నేనెరుగున్నంత వరకే రాశాను. ఊహించి, వాస్తవానికి కల్పనలు అద్ది - కథలు తయారు చేయడం నాకు చేతకాదు. ఒక సంఘటనని కథగా చెప్పాలని, ఆ కథ తెలుసుకున్నవారు ఆ పాత్రల, సంఘటనల నుంచి - వెలుగుని, ఆదర్శాన్ని సుజీవన సరళిని - అందుకుంటారని ఏదో తపన, తాపత్రయం నాకు."

నా ఫ్రెండ్ అన్నాడు - "మాడు కళ్యాణి - ప్రపంచం, కన్నవాళ్ళు, తోబుట్టువులు అంతా అపార్థం చేసుకున్నా; ఖైరి వేసినా - నీవు ఆనాడు 'చేసినది 'సాహసం' అని వీడొక్కడే అంటున్నాడు".

అవును మీరు చేసుకున్నదే - సజీవ కళ్యాణం.

"సాహసమో, చింతకాయో? ఏకదమ్ - ఆల్ ఆఫ్ ఏ సడన్, ఈ లాంఛనాలు, కట్నాలు, పెళ్ళి ఖర్చు, హంగామా, భేషజాలు - చుట్టూరా చూస్తుంటే - వళ్ళు మండిపోయింది. ఆ ఖర్చు చేస్తున్న, చేయిస్తున్న వాళ్ళందరినీ ఒక్కసారిగా కట్టకట్టి, పిచ్చాసుపత్రిలో పారేయాలనిపించింది....." గడగడా మంచినీళ్ళు తాగింది ఆమె. మళ్ళీ తనే అన్నది -

"పెళ్ళిళ్ళలో యిర్థు వర్గాలుచేసే కాల, ధన, వృధా ప్రయాస యింతా అంతా కాదు. తరతరాలుగా చూస్తున్నాం, తెలిసి కొందరు, తెలియక అందరు. 'విక్టిమ్స్' అయిపోతున్న ఘోరమైన భూకంపం లాంటిది ఈ పెళ్ళి ఖర్చు."

నవ్వుచెప్పి చేయడమేగానీ, నవ్వింది చేస్తున్నారా - హిడా -

"మరి దొంగతనం, వ్యభిచారం, మోసం, హత్య, బిచ్చమెత్తుకోవడం, లంచగొండితనం, ఈ రకం లిస్టులో నికృష్టపు - కట్నం, లాంఛనం, వెరశి ఈ 'పెళ్ళి ఖర్చు'ని ఎక్కడ వుంచాలంటారు?" - లేస్తూ అన్నాను నేను.

"వాటన్నిటి మధ్య క్లాసులు పెట్టి యాజిక్వలేటు పెళ్ళి ఖర్చు - ఇంటే సరిపోతుంది."

'హా!'..

తృప్తిగా నవ్వుకున్నాము ముగ్గురము.